ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.07.2024 సమయం: 1230 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర బడ్జెట్ లో కొన్ని రాష్ట్రాల పట్ల వివక్ష చూపారన్న ఆరోపణను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు రాజ్యసభలో తోసిపుచ్చారు.
2. కేంద్ర బడ్జెట్ లో ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో వివక్ష చూపారని ఆరోపిస్తూ, ప్రతిపక్ష ఇండీ కూటమి సభ్యులు ఈ రోజు పార్లమెంటు వెలుపల నిరసన తెలిపారు.
3. బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ మన దేశంలో పర్యటన కోసం ఢిల్లీ చేరుకున్నారు.
4. మహిళల asia cup టీ20 క్రికెట్ టోర్నమెంట్లో భారత్ నిన్న జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్లో నేపాల్ ను ఓడించి సెమీఫైనల్స్ కు చేరుకుంది.

**PAR-BUDGET**

కేంద్ర బడ్జెట్ లో కొన్ని రాష్ట్రాల పట్ల వివక్ష చూపారన్న ఆరోపణను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. ఈ ఉదయం రాజ్యసభ జీరో అవర్ లో ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలకు స్పందిస్తూ... కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రతిపక్షం వారు పాలించే రాష్ట్రాలకు బడ్జెట్ లో ఎటువంటి కేటాయింపులు జరపలేదని, ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆమె అన్నారు. ప్రతి బడ్జెట్ లో ప్రతి రాష్ట్రం పేరు ప్రత్యేకంగా పేర్కొనడం సాధ్యం కాదని, కొన్ని రాష్ట్రాల పేర్లు బడ్జెట్ లో చెప్పనంత మాత్రాన కేంద్ర ప్రభుత్వ పథకాల ఫలాలు ఆ రాష్ట్రాలకు అందడం లేదని భావించరాదని అన్నారు. ఓట్ ఆఫ్ అకౌంట్ బడ్జెట్ కు నిన్న సమర్పించిన కేంద్ర బడ్జెట్ కు మధ్య కాలంలో కేంద్ర కేబినెట్ మహారాష్ట్రలో, పశ్చిమ బెంగాల్ లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలియజేసిందని ఆమె చెప్పారు.

NSD

**PAR-OPPOSITION PROTEST**

కేంద్ర బడ్జెట్ లో ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో వివక్ష చూపరని ఆరోపిస్తూ ప్రతిపక్ష ఇండీ కూటమి సభ్యులు ఈ రోజు పార్లమెంటు వెలుపల నిరసన నిర్వహించారు. అన్ని రాష్ట్రాల పట్ల సమాన వైఖరి చూపాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ Congress అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు Mallikarjun Kharge, ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగిందనీ, ఈ అంశం పై తాము పార్లమెంట్ వెలుపల, లోపల తాము నిరసన వ్యక్తం చేస్తామని చెప్పారు.

NSD

**REV BJP-RAVI SHANKAR**

నీట్ యూజీ పరీక్ష, కేంద్ర బడ్జెట్ విషయాల్లో ప్రశ్నలు లేవనెత్తినందుకు భారతీయ జనతా పార్టీ ఈరోజు ప్రతిపక్షాలను విమర్శించింది న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ సీనియర్

నాయకుడు రవిశంకర్ ప్రసాద్ సుప్రీంకోర్టు నీట్ పరీక్ష నిర్వహణలో విశ్వసనీయత ఏమాత్రం తగ్గలేదని తన తీర్పులో స్పష్టం చేసినప్పటికీ ప్రతిపక్షాలు దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూనే ఉన్నాయని అన్నారు నీట్ పరీక్షలో రిగ్గింగ్ జరిగిన విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం తక్షణ చర్య తీసుకుని సిబిఐ దర్యాప్తునకు ఆదేశించిందని ఆయన చెప్పారు.

NSD

**DAY MEA UK SEC VISIT**

బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ మన దేశంలో పర్యటన కోసం ఢిల్లీ చేరుకున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ లామీకి న్యూఢిల్లీలో స్వాగతం పలికారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని భారతదేశం బ్రిటన్ల మధ్య 'జీవన వారధి'ని బలోపేతం చేస్తుందని జైస్వాల్ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు. భారత యునైటెడ్ కింగ్డమ్ స్వేచ్చా వాణిజ్య ఒప్పందం సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడంపై ప్రధానంగా ఆయన మన దేశ నాయకులతో చర్చిస్తారు. ప్రధానమంత్రి కేర్ స్టార్మర్ నేతృత్వంలో లేబర్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఆ దేశం నుంచి మన దేశానికి అత్యున్నత స్థాయిలో పర్యటన జరగడం ఇదే మొదటి సారి.

NSD

UAE-BUDGET REAX

ఆర్థిక వృద్ధి, ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024 బడ్జెట్‌ను ప్రవాస భారతీయులు మనస్ఫూర్తిగా స్వీకరించారు. నూతన ఆవిష్కరణల అభివృద్ధి, డిజిటల్ కార్యక్రమాల పట్ల ప్రభుత్వ అంకితభావం విస్తృత ఆమోదం పొందింది, విశ్వ విపణిలో భారత్ పోటీ పడటానికి ఈ అంశాలు ముఖ్యమైనవిగా చాలా మంది భావిస్తున్నారు. బంగారం, వెండి రెండింటికీ వర్తించే దిగుమతి సుంకాన్ని 15% నుండి 6%కి గణనీయంగా తగ్గించడానికి ప్రవాస భారతీయులు హర్షించారు. ఈ చర్య దేశంలోకి బంగారాన్ని తీసుకురావడాన్ని ప్రవాస భారతీయులకి ప్రత్యేకంగా ప్రయోజన కారిగా ఉండటం కారణంగా

ఆభరణాల పరిశ్రమను ఉత్తేజపరుస్తుందని భావిస్తున్నారు.  ధరల వ్యత్యాసాల కారణంగా భారతదేశంలోకి బంగారం దిగుమతులకు ప్రధాన వనరు అయిన దుబాయిలో బంగారం కొనుగోలు విధానాలలో మార్పులను చూడవచ్చని భావిస్తున్నారు. తగ్గిన దిగుమతి సుంకం ధర, సునిసిత భారతీయ వినియోగదారులను వారి ఇష్టపడే బంగారం కొనుగోలు గమ్యస్థానాలను పునః సమీక్షించడానికి ప్రేరేపించడమే కాకుండా ఇప్పటికే స్థిరపడిన ఈ వ్యాపార అంచనాలను మార్చి వేసే అవకాశం ఉంది.

NSD

BUDGET - USISPF

అమెరికా-భారత్ దేశాల వ్యూహాత్మక భాగస్వామ్య వేదిక (USISPF) కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసించింది  మోడీ మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత ప్రారంభ బడ్జెట్ భారతదేశంలోని వ్యాపారాన్ని సులభతరం చేసే చర్యలతో స్వదేశీ వినియోగదారులకు, విదేశీ పెట్టుబడిదారులకు మద్దతునిచ్చేదిగా ఉందని పేర్కొంది. 2024-25 కోసం ప్రశంసనీయమైన కేంద్ర బడ్జెట్‌ను సమర్పించినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ను,  భారత ప్రభుత్వాన్ని USISPF అభినందించింది.

NSD

**GOVT - CANCER MEDICINE**

కాన్సర్ మందుల ధరలు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆ మందులపై కస్టమ్స్ సుంకాన్ని మినహాయించింది. పార్లమెంటు కి నిన్న సమర్పించిన బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ మినహాయింపు ప్రకటించారు. మినహాయింపు లభించిన వాటిలో రొమ్ము కాన్సర్, ఊపిరితిత్తుల కాన్సర్, కాలేయ సంబంధ కాన్సర్  చికిత్సకి ఉపయోగించే మరో మూడు ఔషధాలు ఉన్నాయి. ఈ నిర్ణయం వల్ల దేశంలో సుమారు 27 లక్షల మంది కాన్సర్ రోగులకి ప్రయోజనం కలుగుతుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

NSD

BUDGET - KHELO INDIA

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన కేంద్ర బడ్జెట్‌లో, ప్రభుత్వ ప్రధాన క్రీడా కార్యక్రమం, ఖేలో ఇండియా, క్రీడా మంత్రిత్వ శాఖ కేటాయింపుల్లో అగ్రస్థానంలో నిలిచింది. అట్టడుగు స్థాయి క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి మొత్తం క్రీడా బడ్జెట్ 3,442 కోట్ల రూపాయల నుండి 900 కోట్ల రూపాయలు ధక్కాయి. ఇది గత సంవత్సరం సవరించిన 880 కోట్ల రూపాయల పోలిస్తే 20 కోట్ల రూపాయల పెరుగుదలను సూచిస్తోంది. దేశం అంతటా అట్టడుగు స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడంలో కీలకమైన ఖేలో ఇండియాకు, యువ ప్రతిభను పెంపొందించడం, దేశవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాలను పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది.

NSD

**CRICKET-ASIA CUP:**

మహిళల asia cup టీ20 క్రికెట్ టోర్నమెంట్లో భారత్ నిన్న జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్లో నేపాల్ ను ఓడించి సెమీఫైనల్స్ లో స్థానం సంపాదించుకుంది. శ్రీలంకలోని దంబుల్లాలో జరిగిన మ్యాచ్లో భారత్ 82 పరుగుల తేడాతో విజయం సాధించింది భారత్ నిర్దేశించిన 179 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించే ప్రయత్నంలో నేపాల్ జట్టు 96 పరుగులు మాత్రం చేయగలిగింది గ్రూప్ A నుంచి ఇప్పటికే భారత పాకిస్తాన్ జట్లు సెమీఫైనల్స్ కి చేరుకున్నాయి.

NSD

**COAL PRODUCTION**

2024-25లో వెయ్యి మిలియన్ టన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తిని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. జూలై 19 నాటికి బొగ్గు ఉత్పత్తి 294 మిలియన్ టన్నులకు చేరుకుందని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది. సుస్థిర ఆర్థికాభివృద్ధిపై దృష్టి సారిస్తూనే వివిధ రంగాల ఇంధన

అవసరాలను తీర్చేందుకు మంత్రిత్వ శాఖ నిబద్ధతను ఈ సానుకూల ధోరణి చాటి చెబుతోందని పేర్కొంది. విద్యుత్  ఎరువుల రంగాలకు నోటిఫైడ్ ధరలకు తగినంత బొగ్గు సరఫరా ఉండేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**JAL JEEVAN MISSION**

దేశవ్యాప్తంగా 15 కోట్ల ఇళ్లకు మంచినీటి కనెక్షన్లు ఇవ్వడం ద్వారా కేంద్ర జలజీవన్ మిషన్ చారిత్రాత్మక మైలురాయిని దాటింది. ఈ మిషన్ ఐదు సంవత్సరాల వ్యవధిలో ఈ విజయాన్ని సాధించింది. 2019 నాటికి మూడు కోట్లు ఉన్న కనెక్షన్లు 2024 నాటికి 15 కోట్లకు చేరుకున్నాయి.  2024 కల్లా ప్రతి గ్రామీణ గృహానికి మంచినీటిని కొళాయి ద్వారా సరఫరా చేసే లక్ష్యంతో 2019లో జాతీయ జలజీవన్ మిషను ప్రకటించారు జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ సోషల్ మీడియాలో ఈ విషయం తెలియజేస్తూ ఈ కొత్త మైలురాయి వల్ల దేశ ప్రజలకు మంచి పరిశుభ్రమైన నీరు లభించడమే కాక వారి జీవన నాణ్యత మెరుగైందని అన్నారు ఇంతవరకు 100% పంపు నీటి సరఫరాను ఎనిమిది రాష్ట్రాలు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో సాధించారు.

NSD

**SC RULES**

సుప్రీంకోర్టు తన పని వేళల్లో మార్పులు చేసింది.  కొత్త సవరణల ప్రకారం, అత్యున్నత న్యాయస్థానం కొత్త పనివేళలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలుగా ఉండనున్నాయి.  అన్ని సెలవు దినాలు, నెలలోని ప్రతి రెండవ నాల్గవ శనివారాల్లో అత్యున్నత న్యాయస్థానం పనిచేయదని తన నోటిఫికేషన్ లో తెలియపరిచింది.  ఈ కొత్త నిబంధనలు ఆగస్టు 1వ తేదీ నుండి అమల్లోకి వస్తాయి.

NSD

**BLINKEN - ASIA VISIT**

అమెరికా విదేశాంగ మంత్రి Antony Blinken ఈ రోజు నుంచి ఎనిమిది రోజుల పాటు ఆసియా దేశాలలో పర్యటించనున్నారు. Vietnam, Laos, Japan, Philippines, Singapore Mongolia దేశాలలో ఆయన అనేక అంతర్జాతీయ ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతారు. దీనితో అమెరికాకి, హిందూ మహా సముద్రం పసిఫిక్ ప్రాంతంలో మిత్ర దేశాలకీ మధ్య సంబంధాలు మరింత పటిష్టం అవుతాయని భావిస్తున్నారు. ఆ ప్రాంతం ఆభివృద్ధికి అమెరికా కట్టుబడి ఉందని blinken హామీ ఇవ్వనున్నారు. అమెరికాలో రాజకీయ చిత్రం మారుతున్న నేపథ్యంలో అమెరికా విదేశాంగ విధానంలో ఆసియా దేశాలను ప్రభావితం చేసే మార్పులేవీ ఉండబోవని హామీ ఇవ్వడం కూడా blinken పర్యటన వెనుక ఉద్దేశ్యమని విశ్లేషకులు అంటున్నారు.

NSD

**PAR-BUDGET**

Union Finance Minister Nirmala Sitharaman has rejected the allegation of discrimination against some states in the Union Budget. Responding to opposition charges during the Zero Hour in the Rajya Sabha today, she alleged that there is a deliberate attempt by Opposition led by Congress to give the impression to people that nothing has been given to opposition ruled states. She clarified that in every Budget, one does not get an opportunity to name every state of the country. She added that if a particular state is not named in the Budget speech that does not mean that programmes of the Central Government do not go to these states. She said that between the vote of accounts and yesterday's Budget, the Union Cabinet has cleared many development projects in Maharashtra and West Bengal. Earlier, when the House met for the day, Leader of Opposition Mallikarjun Kharge raised the issue alleging that the Union Budget is what he called to save the government. He said, opposition will protest against it. He also said how development will happen if there is no balance in the Budget. After, Minister's response, Opposition parties staged a walk out from the Upper House.

In the Lok Sabha also Opposition parties staged a walk out from the House over the same issue. When the House met, members from Congress, Samajwadi Party, DMK, TMC and others were on their feet protesting over alleged discrimination with states except Andhra Pradesh and Bihar. Speaker Om Birla objected to the conduct of opposition in the House. He said, trying to disrupt the House in the Question Hour in a

pre-planned manner is not appropriate.  Parliamentary Affairs Minister Kiren Rijiju also questioned the behaviour of opposition members.

**PAR-OPPOSITION PROTEST**

Members of Parliament from Opposition INDIA Bloc today protested outside Parliament over alleged discrimination in allocation of funds to opposition ruled states in the Union Budget. They demanded equal treatment to all States. Talking to media, Congress president and Leader of Opposition in the Rajya Sabha Mallikarjun Kharge alleged that injustice has been meted out to opposition ruled states in the Budget and they will protest against it outside and inside the Parliament.

**REV BJP-RAVI SHANKAR**

BJP today hit out at opposition parties over questioning on NEET UG examination and Budget 2024-25. **Addressing a Press Conference in New Delhi today**, Senior BJP leader Ravi Shankar Prasad said, the Supreme Court has clarified in its verdict that NEET examination's sanctity did not compromise, but opposition parties continued to misguide the country. He said, the government took immediate action after it came to know of rigging in the NEET examination and ordered for a CBI inquiry in the matter. Mr. Prasad alleged that Congress leader Rahul Gandhi created a negative image of India in the world. He said, BJP has condemned the opposition parties' behaviour on the NEET examination.

On the opposition parties' remarks on Budget 2024-25, Mr. Prasad said this budget is for every section of the society. He said that the opposition parties need to read and understand the budget.

**DAY MEA- UK SEC. VISIT**

UK Foreign Secretary David Lammy has arrived in India on his first official visit since the assumption of office. External Ministry's  Spokesperson Randhir Jaiswal welcomed Mr. Lammy on his arrival to New Delhi. In a social media post, Mr. Jaiswal said that the visit will strengthen the Comprehensive Strategic Partnership between the two countries and will make the 'living bridge' between India and the United Kingdom stronger.

**UAE-BUDGET REAX**

The Indian diaspora has warmly embraced Budget 2024, commending its emphasis on economic growth and innovation. The government's dedication to infrastructure development and digital initiatives has garnered widespread approval, with many viewing these as vital for boosting India's global competitiveness. A standout feature for the diaspora is the significant reduction in gold import duty from 15% to 6%, applicable to both gold and silver. This move is seen as particularly beneficial for Non-Resident Indians (NRIs) bringing gold into India and is expected to invigorate the jewelry industry. Dubai, a major source of gold imports to India due to price differentials, may see shifts in buying patterns. The reduced import duty could prompt

price-sensitive Indian consumers to reevaluate their preferred gold shopping destinations, potentially altering established market dynamics.

## BUDGET - USISPF

The US-India Strategic Partnership Forum (USISPF) commended Union Budget, and said that the inaugural budget of Modi 3.0 supports both consumers at home and foreign investors with steps to enhance the ease of doing business in India. The USISPF congratulated Finance Minister Nirmala Sitharaman and the Indian government on presenting a commendable Union Budget for 2024-25. The USISPF stated that inaugural budget of Modi 3.0 strikes a fine balance between inclusive fiscal prudence, and growth-oriented initiatives, and supports both consumers at home and foreign investors with steps to enhance the ease of doing business in India. The Budget's salient features touched on reducing tax and tariff burdens on individuals and industries, a hallmark of Prime Minister Modi's fiscal priorities.

## GOVT - CANCER MEDICINE

Government has exempted customs duty on Cancer medicines to improve the affordability of these drugs. Union Finance Minister Nirmala Sitharaman announced the exemption of three additional cancer medicines from customs duty in the proposed Union Budget 2024-25 in Parliament yesterday. These medicine are Trastuzumab Deruxtecan for Breast Cancer, Osimertinib for Lung Cancer and Durvalumab for Lung Cancer and Biliary Tract Cancer. Union Health Ministry said, 27 lakh cancer patients in the country will benefit from this decision.

The Ministry said, the Finance Minister also revised the custom duty rates on X-ray tubes and flat panel detectors. These revised rates are expected to positively impact the X-ray machine industry by enhancing component availability at lower costs.

## BUDGET - KHELO INDIA

In the Union Budget presented by Finance Minister Nirmala Sitharaman, the government's flagship sports initiative, Khelo India, emerged as one of the top beneficiaries in the sports ministry's allocation. The program, aimed at fostering grassroots sports, secured 900 crore rupees from the overall sports budget of over 3,442 crore rupees. This marks a 20 crore rupees increase from the previous year's revised allocation of 880 crore rupees. Khelo India, which has been pivotal in promoting sports at the grassroots level across India, continues to be a priority for the government as it aims to nurture young talent and enhance sporting infrastructure nationwide.

Ever since the inaugural Khelo India Youth Games in 2018, the government has continued to add more programmes. The sports ministry added Khelo India University Games in 2020, before also launching the Khelo India Winter Games the same year and the Khelo India Para Games in 2023.

Hundreds of Khelo India State Centres of Excellence have been set up across the country, which aim to provide facilities for athletes with potential. Several Khelo India athletes are currently in India's Olympic-bound contingent.

**DAY CRICKET-ASIA CUP**

In Women Asia Cup Cricket, Bangladesh to take on Malaysia in a Group - B match at Dambulla International Stadium in Sri Lanka today. The match will start at 2.00 PM IST. In another Group- B match, Sri Lanka to face Thailand at 7.00 PM IST.

Yesterday, India sealed their spot in the semifinals with a dominating 82-run victory over Nepal in their final Group-A match at Dambulla . Chasing the target of 179, Nepal managed to score just 96 runs in 20 overs. For India Deepti Sharma clinched three wickets, while Radha Yadav and Arundhati Reddy took two wickets each.

Earlier, opting to bat first, Indian openers Shafali Verma with 81 off 48 balls and Dayalan Hemalatha with 47 stitched together 122 runs partnership for the first wicket as India posted 178. Shafali Verma declared player of the match.

From Group A, India and Pakistan have qualified for the semifinals, while Nepal and UAE have been eliminated. The semifinal spots from the group are yet to be determined.

**COAL PRODUCTION**

Government has set a coal production target of over one thousand million tonnes in 2024-25. Union Coal Ministry said, as of 19th July, the coal production has reached over 294 million tonnes, reflecting a robust growth rate of around 11 per cent compared to the same period last year. It said, this positive trend underscores the Ministry’s commitment to meeting the energy demands of various sectors while maintaining a focus on sustainable economic development. The Ministry said, government is committed to ensure an adequate supply of coal at notified prices for the Power and Fertilizer sectors.

**JAL JEEVAN MISSION**

The National Jal Jeevan Mission has achieved a historic milestone providing tap water connections to 15 crore rural households across the country. The Mission has showcased unprecedented speed and scale increasing rural tap connection coverage from three crore in 2019 to 15 crore in a short span of five years. The mission was announced in 2019, with the aim to provide tap water supply to every rural home by 2024.

In a post on social media post, Jal Shakti Minister C.R. Patil said, this milestone has not only given a gift of pure water to the countrymen but also improved their quality of life. As on date, eight States and three Union Territories have achieved 100 per cent coverage. This includes Goa, Telangana, Haryana, Gujarat, Punjab, Himachal

Pradesh, Mizoram, Arunachal Pradesh, Puducherry, Dadra and Nagar Haveli and Daman and Diu, and Andaman and Nicobar Islands.

**SC- RULES**

The Supreme Court has amended its rules related to the court's working hours. According to the amendment, the new working hours will be 10 AM to 5 PM. The Apex court in its notification said that the office of the court will remain closed on holidays and on second and fourth Saturday of the month. The new rules will come into force from 1st August.

**BLINKEN - ASIA VISIT**

The US Secretary of State Antony Blinken will visit Asian countries including Vietnam, Laos, Japan, the Philippines, Singapore and Mongolia for a series of international and bilateral meetings. Beginning from today Blinken's eight-day trip aimed at strengthening ties with Indo-Pacific allies and partners. His priority will be to assure them that the United States remains committed to the region. Blinken's attendance will be more important to show that the changing political landscape in the US would not affect the trajectory of American foreign policy, at least while Biden is president.